ఘనంగా నూతన కార్యాలయం ప్రారంభం



2

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం, 02 ఫిబ్రవరి, 2024
పేజీలు - 4




- బాల్యంలో విద్యకు దూరమవుతున్న తండావాసులు
- పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ప్రభుత్వ ఉద్యోగులు...
- మారుమూల గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల పనితీరు అస్తవ్యస్తం....
- సమయపాలన పాటించని బడిపంతుల్లు....
- సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా...
- విద్యా వ్యవస్థపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి.... గ్రామస్తుల ఆవేదన...
- మా పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించలేని దీనస్థితి....

2లో

# బడిగంట మోగాలంటే.. బస్సు రావాల్సిందేనా.?





తెలంగాణ రాష్ట్రంలో అన్ని సంబండ వర్గాల ప్రజలకు విద్య అందించడంలో ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు వెచ్చించి, ప్రభుత్వ ఉద్యోగులను నియమించి మారుమూల గ్రామాలలో పాటు ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అందుకు భిన్నంగా అచ్చంపేట నియోజకవర్గం లోని సిద్దాపూర్, మన్నెవారిపల్లి, ఘణపూర్, అక్కారం, బక్కలింగయ్యపల్లి, తదితర తండాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్య దూరం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో ఫోకస్ న్యూస్ దినపత్రికతో గురువారం తెలిపారు.

*ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి పోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్*

**సహకరించని**

**మార్లపాడుతండ సెక్రటరీ**

**చుట్టపు చూపుగా వచ్చి**

**వెళ్తున్నారనీ గ్రామస్తుల ఆరోపణలు...**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 1:** అభివృద్ధికి ఆమడ దూరంలో మార్లపాడుతండ సెక్రటరీ జబ్బర్ లాల్ ఉన్నాడని గ్రామస్తులు బిచ్చులాల్, బోగ్య నాయక్ లతో పాటు మరో కొంతమంది ఆరోపిస్తున్నారు. గత నెల 26 జనవరి గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా వచ్చి నేటి వరకు గ్రామ పరిపాలనపై కన్నీటి కూడా చూడడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సెక్రెటరీ మా గ్రామానికి ఉన్న ఒకటే లేకున్నా ఒకటే అని మండిపడుతున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా పారిశుధ్య లోపం, ప్రధాన రహదారుల వెంట పైప్ లైన్ల లీకేజీలు, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం, మురుగునీరు పేరుకుపోయినని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ పరిపాలనకు అందుబాటులో లేని సెక్రెటరీనీ తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం బోడు కూడా నోచుకోలేని పరిస్థితి దాపురించిందని పలువురు విమర్శిస్తున్నారు.







# అభివృద్ధికి ఆటంకం

# బడి గంట మోగాలంటే బస్సు రావాల్సిందేనా....?

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి పోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 1:** తెలంగాణ రాష్ట్రంలో అన్ని సంబండ వర్గాల ప్రజలకు విద్య అందించడంలో ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు వెచ్చించి, ప్రభుత్వ ఉద్యోగులను నియమించి మారుమూల గ్రామాలలో పాటు ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అందుకు భిన్నంగా అచ్చంపేట నియోజకవర్గం లోని సిద్దాపూర్, మన్నెవారిపల్లి, ఘణపూర్, అక్కారం, బక్కలింగయ్యపల్లి, తదితర తండాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్య దూరం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో ఫోకస్ న్యూస్ దినపత్రికతో గురువారం తెలిపారు.

**ఆ గ్రామాలకు బడిగంట మోగాలంటే అర్టిసి బస్సు రావాల్సిందే......**

అచ్చంపేట మండల పరిధిలోని ఉన్న బక్కలింగాయపల్లి గ్రామానికి దాదాపు అచ్చంపేట నుండి 70 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఆర్టీసీ బస్సు లో ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిరోజు ఇదే బస్సులో ప్రయాణం చేసి పాఠశాలలకు చేరుకుంటారు. చివరిలో ఉన్న ఘణపూర్, అక్కరం, గ్రామాల మీదుగా చేరు వెళ్లి చివరికి బక్క లింగయ్య పల్లికి చేరుకుంటుంది. ఉదయం 9:30 గం. పాఠశాలను ప్రారంభించవలసి ఉంటుంది. అక్కడికి చేరుకోవడానికి ఉ.10:00 అవుతుంది. నిత్యం ఇది తంతు జరుగుతుంది. మళ్లీ మధ్యాహ్నం మూడు గంటలకు బక్కలింగాయపల్లికి రావడంతో అదే బస్సులో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి తిరుగు ప్రయాణం చేరుకొని అచ్చంపేట పట్టణం లో నివాసం ఉంటున్నారని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**బాల్యంలో విద్యకు దూరమవుతున్న చిన్నారులు....**

చిన్నతనం నుండే విద్యాబుద్ధులతో మంచి ప్రయోజకుడు కావాలని కలలుగంటున్న మారుమూల గ్రామాలలో జీవనం కొనసాగిస్తున్న ఆ గిరిజన తల్లిదండ్రులు మా పిల్లలకు విద్య దూరమవుతుందని ఆవేదన వెల్లుబుచ్చుతున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకొని పట్టణ ప్రాంతాల్లో ఉండి తమకు ఇష్టం వచ్చినట్లుగా స్కూళ్లకు వచ్చి వెళ్తున్నారని ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో విద్యకు దూరమవుతున్న విద్యార్థులకు అన్ని విధాలుగా విద్య అందించేందుకు సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

**పాఠశాలకు విద్యార్థులు ముందు ఉపాధ్యాయులు తర్వాత....**

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు వచ్చినా రాకున్నా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు తీసుకొచ్చి ఉపాధ్యాయులు వచ్చిన తర్వాత తమ పిల్లలను స్కూల్లోనే కూర్చోబెట్టి ఉపాధ్యాయుల కోసం ఎదురుచూస్తున్న దుస్థితి నెలకొంది.

**ఆర్టీసీ బస్సే దిక్కు...**

**మాకు వేరే మార్గం లేదు : టీచర్స్ వివరణ**

ప్రతిరోజు స్కూలుకు రావడానికి ఆర్టీసీ బస్సే మాకు తిక్కని లేకుంటే మేము ఎలా పాఠశాలకు రావాలో మాకు అర్థం కావడం లేదని బక్క లింగాయపల్లి, అక్కారం, ఘణపురం, మన్నె వారి పల్లి తదితర తండాలలో ఉద్యోగం చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు అంటున్నారు. ఈ విషయం మా ఉన్నతాధికారులకు పూర్తిస్థాయిలో తెలుసునని వారు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9:30 నిమిషాలకు ప్రభుత్వ పాఠశాలలను తెరవాల్సి ఉంది. అందుకు భిన్నంగా ఏ ఒక్క రోజైనా సమయపాలన పాటించకుండా బస్సు వచ్చిన తర్వాతనే బడి గంట మోగుతుందని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తిరిగి రిటన్ మూడు గంటలకు పాఠశాల నుండి వెనుదిరిగి అచ్చంపేట పట్టణానికి చేరుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ప్రభుత్వ పాఠశాలల తీరు అగమ్య గోచరంగా తయారవుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతినెల వేళలో జీతాలు తీసుకొని తూతూ మంత్రంగా బడులకు వెళ్తున్నారనీ పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఉపాధ్యాయులు ఎవరు ఉండమని చెప్పారని గ్రామస్తులు ఉపాధ్యాయుల పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రభుత్వం పాఠశాలలపై సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టవలసిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, కోరుతున్నారు.

# కార్యకర్తలందరిని కంటికి రెప్పలాగా కాపాడుకుంటా..

- ఉప్పల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తా
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్ :** హాప్సిగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సన్నాహాక సభకు ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 తారీకున మల్లాపూర్ లోని విఎన్ఆర్ గార్డెన్లో జరగబోయే సమావేశానికి నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు అదేవిధంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నా గెలుపుకై సైనికులాగా పనిచేసిన ముఖ్య నాయకులను మరియు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఉప్పల్ గడ్డపై ఏ విధంగా గులాబీ జెండా ఎగురవేశారో అదేవిధంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం ఎంపీ టికెట్ ఎవరికి ఇచ్చిన మనమందరం సైనికుడి లాగా పనిచేసి పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాసరావు కార్పొరేటర్లు శాంతి సాయి జన శేఖర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దేవేందర్ రెడ్డి ప్రభుదాస్ శ్రీదేవి భవాని రెడ్డి మరియు డివిజన్ అధ్యక్షులు డి బి చారి మేకల ముత్యం రెడ్డి దప్పు గిరిబాబు వేముల సంతోష్ రెడ్డి పల్లె నరసింహారావు కాసం మహిపాల్ రెడ్డి ఎండి ముస్తాక్ శ్రీనివాస్ రెడ్డి సురుగు మహేందర్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్లు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మానందం జన్మదిన వేడుకలు




**ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 1**

అమ్రాబాద్ మండలంలోని క్లాస్ మెంట్ క్లబ్ లో అమ్రాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా హాస్యనటులు బ్రహ్మానందం జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ అమ్రాబాద్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు హాస్య పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు గెలుపొందిన విద్యార్థులు గణేశ్ , ప్రవీణ్ నవ్య శ్రీ ,నవిత లకి క్లాస్ మేట్ క్లబ్ తరఫున పూరి రాజేష్ సహకారంతో బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరామ్ మాట్లాడుతూ సేవలను కొనియాడడం జరిగింది కన్వీనర్ అనిల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు క్లాస్ మేట్ క్లబ్ ఎంతగానో కృషి చేస్తుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుకారాం ,కౌసల్య మేడం, శంకర్,చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన కార్యాలయం ప్రారంభం





**నేటి ఫోకస్ న్యూస్, బామిని రఘుపతి:** మౌలాలి పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నోముల రెసిడెన్సి అపార్ట్మెంట్ భవనంలో బుధవారం రోజు మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ సంబంధించిన "అఖిలభారత పద్మశాలి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్" ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పద్మశాలి సంఘం కన్వీనర్ బూస మల్లేశం నేత, అసోసియేషన్ చైర్మన్ అమృత్ రామచందర్ నేత,( నూతన అధ్యక్షులు గుండేటి సదానందం నేత, వారి ఆధ్వర్యంలో) ప్రధాన కార్యదర్శి భామిని రఘుపతినేత, కోశాధికారి దుడుక లక్ష్మీనారాయణనేత,వైస్ చైర్మన్ బొమ్మ కరుణాకర్ నేత, ఉపాధ్యక్షులు గుండా మధుసూదన్ నేత, దూస శ్రీనివాస్ నేత, సంయుక్త కార్యదర్శి ఎషాల ఈశ్వర్ నేత,సలహాదారులు గంజి గణేష్ నేత, కార్యనిర్వాహన కార్యదర్శి జన్ను బాల వెంకటేష్ నేత ,కార్యనిర్వాహన సభ్యులు జంగం రాజమల్లు నేత,మహిళా అధ్యక్షురాలు పొట్ట బత్తిని పద్మావతి నేత,మహిళా ఉపాధ్యక్షురాలు కాముని హైమావతినేత, మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల రమాదేవి నేత, బొమ్మ అశోక్ నేత, శ్రీధర్,పెద్ద బొమ్మ బాబు నేత,వంగ సునీత నేత, కొటాల పాండు నేత,దోర్నాల భాస్కర్ నేత, మూషం,వల్లభు మధుమోహన్ నేత, వల్లపు కృష్ణమూర్తి, నేత,ఆధ్వర్యంలో నోముల రెసిడెన్సి కాంప్లెక్స్ భవనంలో నూతన కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు.

## కన్న తల్లిని కర్కశంగా హాత్య చేసిన కుమారుడు



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బండమీది తండాకు చెందిన చిన్నమ్మ (50) అనే మహిళ తన కుమారుడి చేతిలో కర్కశంగా హత్యకు గురైంది. చిన్నమ్మ కుమారుడు వడ్త్యావత్ రాజు (30) అనే యువకుడు బుధవారం ఉదయం తల్లితో గొడవపడి క్షణికావేశానికి గురై ఈలపీటతో ఆమె గొంతు కోసి చంపేసినట్లు కొత్తకోట సీఐ రత్నం తెలిపారు. మహిళ మృతదేహాన్ని వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. అలాగే నిందితుడు రాజును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం



**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం :** ఈ రోజు తో 5 సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కర్చల్ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ షైక్ యాదుల్ల వార్డ్ మెంబర్లు పవిత్ర యాదమ్మ తులజమ్మ రూతమ్మ నర్సింలు షామయ్య పుణ్యవతి గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గ్రామ ప్రజల సమక్షంలో గనంగా సన్మాన కార్యక్రమం జరిగింది కార్యక్రమం లో గ్రామ సెకటరీ బాలకృష్ణ రెడ్డి గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు న్యూస్ రిపోర్టర్ పి. మధుకర్ రెడ్డి

# రావినూతల గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసా

- సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ పదవి ఉన్నా లేకున్నా నేను ఎప్పుడు ప్రజల మనిషిని,,,,,
- ఐదేళ్లు పదవీకాలం తృప్తినిచ్చింది
- కొమ్మినేని ఉపేందర్



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 01:** రావినూతల గ్రామ ప్రజలందరికీ నమస్కారాలు మన గ్రామానికి సర్పంచ్ గా సేవలు అందించడం నా అదృష్టం గా భావిస్తున్నాను.ఈ రోజుతో పదవి కాలం పూర్తిఐనది అని తెలియజేస్తున్నాను.నాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపించి నేటితో నా సర్పంచ్ పదవి కాలం విజయవంతంగా పూర్తి కావడంలో నాకు సహకరించిన కార్యదర్శికి, వార్డు మెంబర్స్ కు,పాలకవర్గానికి, వివిధ హోదాలో ఉన్న గ్రామ ప్రజా ప్రతినిధులకు,వివిధ హోదాలో గ్రామంలో పని చేసిన ప్రభుత్వ అధికారులకు,అంగన్వాడి లకు, ఏఎన్ఎం ఆశ కార్యకర్తలకు, వెలుగు డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు, హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లకు, నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న అధికారులకు, వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న అధికారులకు, వివిధ బ్యాంకుల్లో పనిచేస్తున్న అధికారులకు,పోలీస్ శాఖ వారికి, విద్యాశాఖ అధికారులకు, మండల పరిషత్ మరియు తాసిల్దార్ ఆఫీస్ అధికారులకు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మరియు అధికారులకు,పిఆర్డిఈ కెవికె శ్రీనివాసరావు,మిషన్ భగీరథ జేఈ ఎర్ర శ్రీనివాసరావు,అన్ని డిపార్ట్మెంట్ల ఏ ఈ జె ఈ మరియు డీఈ లకు మరియు గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.రావినూతల గ్రామంలో రైతు వేదిక, నర్సరీ, పల్లె ప్రకృతి వనం,వైకుంఠధామం, సిసి రోడ్లు,సైడ్ డ్రైనేజీలు,193 మందికి వికలాంగుల మరియు వృద్ధుల పెన్షన్లు,సుమారు 258 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు,గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పంట నష్ట పరిహారం మన గ్రామంలోనే ప్రకటించి రైతులందరికీ అందే విధంగా పార్టీలకతీతంగా పనిచేయడం జరిగింది.అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అందే విధంగా పనిచేయడం జరిగింది.ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును స్వీకరించడం జరిగింది. ఇంత చిన్న వయసులో నన్ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత అప్పగించి విజయవంతంగా పూర్తి చేయడంలో మీ సహకారం మర్చిపోలేనిది. తెలిసో తెలియకో ఏదైనా తప్పు చేసి ఉంటే నన్ను మీ పెద్ద మనసుతో క్షమించండి. పదవి ఉన్నా లేకున్నా నేను ఎప్పుడు ప్రజల మనిషిని మీ మనిషిని.మీకోసం ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటాను. పరిపాలన విషయంలో నాకు సహకరించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ నామా నాగేశ్వరరావుకి, మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ కి,జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజుకి, పెద్దలు కొండభాల కోటేశ్వరావు కి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి, రాజ్యసభ సభ్యులు వృద్దిరాజు రవిచంద్ర కి, ప్రస్తుత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియు మా గ్రామ మిత్ర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సమస్య వస్తే ఇది ఉపేందర్ తోనే సాధ్యం అనుకునే మీకు నేను ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటాను.సదా మీ సేవలో,కొమ్మినేని ఉపేందర్,రావినూతల గ్రామ సర్పంచ్.

# ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి

- అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య..



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 01:** ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి జరిగిందని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకోని పదవి విరమణ పొందుతున్న నేపథ్యంలో గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు సర్పంచ్ కడెం యాకయ్య మరియు పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామస్తులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ...ప్రజల ఆశీర్వాదం, ప్రేమానురాగాలతో సర్పంచ్ గా తనను ఎన్నుకొని అధిక మెజారిటీతో గెలిపించారని, ప్రజలే నా దేవుళ్ళని కొనియాడారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని గుర్తు చేశారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కోట్ల రూపాయల నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, వైకుంఠధామాలు, సీసీ కెమెరాలు, రైతు వేదిక, క్రీడా ప్రాంగణం, ప్రకృతి వనాలు, అమ్మాపురం నుండి కంటాయాపాలెం వరకు బీటీ రోడ్డు, హెల్త్ సెంటర్, ఆలయాలు, హైమాక్స్ లైట్లతో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని తెలిపారు. నాకు సహకరించిన మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మాపురం రెండవ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి, వార్డు సభ్యులు జూలూరి జగన్, గద్దల శ్రీకాంత్, కోటగిరి సంతోష్ గౌడ్, ఎల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, గ్రామ పెద్దలు తమ్మెర వీరభద్రరావు, రామారావు, కడెం హుస్సేన్, కిన్నెర తులసిరామ్, ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య, కారోబార్ యాకయ్య, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్షర విజేత నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహశిల్దార్ వెంకటేశ్వర్లు




**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఫిబ్రవరి 01:** మధిర పత్రికా రంగంలో అక్షర విజేతకికి ప్రత్యేక స్థానం ఉందని తహశిల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం అక్షర విజేత జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను స్టాఫ్ రిపోర్టర్ వి.శ్రీనివాసరావు(వాసు) తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అక్షర విజేత పత్రిక ఎప్పటికప్పుడు వార్తలను పాఠకుల ముందుంచుతూ విశేష ప్రజాదరణ పొందిందన్నారు.భవిష్యత్తులో వినూత్న రీతిలో వార్త కథనాలను రాసి ప్రజల మన్ననలు పొందాలని అయన ఆకాంక్షించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సహచర జర్నలిస్టులు మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి,మనం స్టాఫ్ రిపోర్టర్ పార్శపు అరుణ్,నవ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ అర్జున్,నిఘా స్టాఫ్ రిపోర్టర్ టి.రమేష్ ,6 టీవీ ఏడవల్లి శ్రీధర్,జనం సాక్షి స్టాఫ్ రిపోర్టర్ మువ్వా రామకృష్ణ,అక్షర విజేత టీవీ వంగూరు గోపి,తహశిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాక్యం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు 01:** పత్రికా రంగంలో ప్రజా వాక్యంకి ప్రత్యేక స్థానం ఉందని బోనకల్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.సాయికుమార్ అన్నారు.గురువారం ప్రజావాక్యం తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను స్టాఫ్ రిపోర్టర్ తగరం రమేష్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా వాక్యం పత్రిక ఎప్పటికప్పుడు వార్తలను పాఠకుల ముందుంచుతూ విశేష ప్రజాదరణపొందిందన్నారు. భవిష్యత్తులో వినూత్న రీతిలో వార్త కథనాలను రాసి ప్రజల మన్ననలు పొందాలని అయన ఆకాంక్షించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఎస్ఐ దారెల్లి బాలస్వామి,సహచర జర్నలిస్టులు బోనకల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేగల యాలాద్రి,టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ ఎస్ కే బడే,ప్రభ న్యూస్ రిపోర్టర్ షరీఫ్,వాస్తవ నేస్తం రిపోర్టర్ పెంటు సాయిబు,నేటి ఫోకస్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ మాగి ముఖేష్,నిజం రిపోర్టర్ యంగల గౌతం,మరియు పోలీస్ సిబ్బంది విద్యుత్ కార్యాలయం సిబ్బంది పుట్ట కిరణ్, పాతకోటి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్ :** గజ్వేల్ శాసన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడానికి అసెంబ్లీకి విచ్చేసిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అబద్ధాలతో కూడుకున్న బడ్జెట్

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యం.గిరి

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 0 1:**



కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా 47,66 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ప్రభుత్వానికి రాబడి 30.80 కోట్ల మాత్రమే అని చెప్పారు.ఈ తేడాను ఎట్ల సమకూర్చుకుంటారు చెప్పలేదు ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా ఆదాయం పెరిగిందని చెప్తున్నారు ఇందులో వ్యవసాయ రంగానికి తక్కువ బడ్జెట్ ని కేటాయించారు.విపరీతంగా ధరల పెరుగుతున్నాయి ఒక బియ్యం గురించి కిలో 29 రూపాయలకు ఇస్తామని ఒక మాట చెప్పారుగతంలో ఇచ్చిన హామీలు ఏది కూడా అమలు చేయకుండా ఇప్పుడు రంగులు ప్రపంచాన్ని చూపించాలని తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రయత్నంలోనే భాగమే ఈ బడ్జెట్ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గిన పెరిగాయని చెప్తున్నారు గత 2014 ముందున్న అప్పులు కంటే ఈ పది సంవత్సరాల కాలంలో కోటి 60 లక్షల కోట్లు అప్పులు పెరిగాయి ప్రభుత్వ ఖర్చులకు అప్పులు చేస్తున్న పరిస్థితి నేడు దేశంలో ఉంది అందుకే బిజెపి ప్రభుత్వం ప్రజలకు అర్థం కాని అంకెల గారడితో మోసం చేయాలని చూస్తుందన్నారు.

# కలకోట అభివృద్ధిలో తనదైన ముద్రవేసిన సర్పంచ్ దయామణి

- సర్పంచ్ యంగల దయమణి తన పరిపాలన కాలంలో అభివృద్ధి పథంలో నడిపించారు...
- ఏళ్లుగా పెండింగ్లో ఉన్న అనేక సమస్యలను ఆమె ఆధ్వర్యంలో పూర్తి



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 01:** బోనకల్ మండలంలోని కలకోట గ్రామ పంచాయతీని సర్పంచ్ యంగల దయమణి తన పరిపాలన కాలంలో అభివృద్ధి పథంలో నడిపించారు, ప్రజా సమస్యల మీద స్పందిస్తూ మౌళిక సదుపాయాల కల్పనలో ఆమె నిరంతరము పనిచేశారు.ఏళ్లుగా పెండింగ్లో ఉన్న అనేక సమస్యలను ఆమె ఆధ్వర్యంలో పూర్తి చేయగలిగారు,వీటితోపాటు ప్రజలకు సామాజిక అవగాహన కల్పించి ఇంకుడు గుంటలు తీయడం ద్వారా నీటి పొదుపును ప్రజలకు తెలియజేశారు, ప్రభుత్వ నిర్ణయం మేరకు లక్షలు హెచ్చించి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా డంపింగ్ యార్డ్,పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, కమ్యూనిటీ వెయిటింగ్ హాల్స్ ని కూడా నిర్మాణం చేయించారు, గ్రామములో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేసి ప్రత్యేకంగా కడియం నుంచి మేలు జాతి పంట మొక్కలను తెప్పించి రోడ్లకు ఇరువైపులా నాటించి ప్రతిరోజు టాంకర్ ద్వారా నీటిని పోస్తూ పల్లెలో పచ్చని వాతావరణాన్ని సృష్టించారు, పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ లో గ్రేడింగ్ చేయడం ద్వారా గ్రామ పరిశుభ్రత లో కీలక పాత్ర పోషించారు,వర్షాకాలంలో స్టాగ్నెట్ వాటర్ లేకుండా చూశారు,గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్లు,డ్రైనేజీ కాల్వలు,విద్యుత్ పోల్ లు,లింక్ రోడ్లను స్థానిక ఏం ఎల్ ఎ ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ద్వారా పూర్తి చేయించి అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి సామాజిక చైతన్యం కల్పించారు,పంచాయితీ పాలకమండలి తీసుకునే నిర్ణయాల్ని అమలు చేస్తూ గ్రామ ప్రజల చేత శభాష్ అనిపించుకున్నారు,ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్ లైటింగ్, పారిశుధ్యం, సామాజిక అవగాహనతొ పాటు తెలంగాణ అమరవీరులు, గాంధీ, అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రావ్ లాంటి మేధావులు సంస్కరణ కార్యక్రమాలను నిర్వహించి దేశభక్తి చాటారు,ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిపాలనలో తనదైన ముద్ర వేశారు,కరోనా కష్టకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆరోగ్య నియమనిభందనలు తెలియజేస్తూ, రోడ్ల వెంబడి బ్లీచింగ్ చెల్లించి క్లోరినేషన్ చేయించి , గ్రామ పంచాయతీ ద్వారా ప్రత్యేకమైన మాస్కులు పంపిణీ చేయించారు, కరోనా సోకినవారికి దాతల ద్వారా గ్రామం అంతా పండ్లు,కూరగాయలు,కోడిగుడ్లు, బియ్యం,తదిత నిత్యావసర సరుకులు పంపిణీ చేయించి కష్టకాలంలో నేనున్నానని అభయం ఇచ్చారు, బ్రతుకుతెరువుకై ఒరిస్సా, అస్సాం, చత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీలకు మౌళిక వసతులు కల్పిస్తూ గ్రామ పంచాయతీ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయించారు, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పల్లె ప్రగతి లాంటి సామాజిక కార్యక్రమాల నిర్వహించి ప్రజల నుంచి సమస్యలను సేకరించి గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి అధికారుల ద్వారా రూపకల్పన చేశారు,ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పల్లె ప్రకృతి వనమును, నర్సరీని, వైకుంతధామం, శాగ్రిగేషన్ షెడ్ నిర్మాణం లను అద్భుతంగా తీర్చిదిద్దుతూ, మహిళా ప్రతినిధులు తామేమీ తక్కువ కాదన్నట్లు అభివృద్ధి లో చురుగ్గా వ్యవహరించారు సర్పంచ్ యంగల దయామణి,ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా పెద్దలు పైడిపల్లి కిషోర్ కుమార్,ఉప సర్పంచ్ చావా హరిత,సెక్రటరీ లక్ష్మి, పాలకమండలి సభ్యుల సహకారం మరువలేనిదని ఆమె గుర్తు చేసారు. ఉపాధి కూలీలకు మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేస్తూ కరోనా నియమనిబంధనలు పాటించి పని చేసుకోవాలని ప్రతి గ్రూప్ మేట్లు దూర దూరంగా ఉండి పని చేసుకునే లాగున పని ఐడిలు ప్రిపేర్ చేయించాలని సెక్రటరీ ని ఆదేశించి ,ఎండలో సహితం క్షేత్ర పరిశీల చేసి వారికీ మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా కొందరు కూలీలు తమకు సకాలంలో పైకం అందడం లేదని పనిలో తక్కువ డబ్బులు పడుతున్నాయని ఆమె దృష్టికి రాగానే తక్షణమే స్పందించి టెక్నికల్ అసిస్టెంట్ తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయించారు.

ప్రాణసంకటమైన లెక్కచేయకుండా ఇంటింటి సర్వేలో పాల్గొంటూ ఆరోగ్యసిబ్బంది, పంచాయితీ సిబ్బందితొ కోవిడ్ బాధితులకు రోజు వారి దినచర్యలో భాగంగా పల్స్ చెక్ చేయటం, శానిటేషన్ చేయించటం లాంటి కార్యక్రమాలు తొ ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేయిస్తున్న వారికీ , కావలసిన పీపీ కిట్స్, శానిటైజర్లు, పేస్ షిల్డ్,మాస్కు, గ్లౌజ్ ,పల్స్ ఆక్సిమీటర్ లు ఇచ్చి వారితో కలిసి గ్రూపులుగా ఇంటింటి సర్వేలో సర్పంచ్ దయామణి పాల్గొన్నారు ,క్రిటికల్ కండిషన్ లో ఉన్న కోవిడ్ పేషెంట్ లకు సహితం ప్రాణాలకు తెగించి ఆక్సిజెన్ పల్స్ మీటర్ తో పల్స్ చెక్ చేసి రికార్డులో నమోదు చేయించి ఖమ్మం హాస్పిటల్ కు పంపించారు,ఈ సందర్బంగా కొందరి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించటం పట్ల సర్పంచ్, సెక్రటరీ సిబ్బందిని అభినందిస్తూ వెన్నుతట్టి ఆమె ప్రోత్సహించారు. మొక్కల సంరక్షణలో మిక్కిలి భాద్యతగా నీటి ఎద్దడి లేకుండా రోజుకు మూడు, నాలుగు ట్యాంకులను ట్రాక్టర్కి నింపుకొని చెట్లు ఎండిపోకుండా అనుక్షణం వాటికి నీరు పెట్టడం పాడైపోయిన చెట్ల స్థానంలో కొత్త మొక్కలు నాటించడం, పాదులు నిరంతరం చేయించి ట్రీ గార్డులు పెట్టించారు గతంలో ఎన్నడూ లేనట్లుగా పంచాయతీ సిబ్బంది పై పనులు భారం పడిందని శానిటేషన్, మంచి నీటి సరఫరా లో ఎటువంటి లోపం జరగకుండా నిత్యం పర్యవేక్షణ చేశారు. కోవిడ్పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఐసొలేషన్ సెంటర్ ఏర్పాటులో చొరవ గ్రామంలో కరోనా వైరస్ ప్రబలకుండా అరికట్టడం కోసం ప్రజల్ని ఎప్పటికప్పుడు స్వీయనియంత్రణ చర్యలు పాటించే లాగున మైకు, డప్పు చాటింపు ద్వారా అవగాహన కల్పిస్తూ బాధితులకు సకాలంలో మందులు అందించేటట్లు చూస్తూ వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు,బాధితుల్లో ఇరుకైన గదుల్లో ఉన్న వారు ఉమ్మడి కుటుంబంలో నివాసయోగ్యంగా లేని వారు కోవిడ్ బారిన పడిన వారిని హైస్కూల్ ఆవరణంలో తాత్కాలిక ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటుచేశారు ,కరోనా వైరస్ ఉదృతంగా ఉన్న నేపథ్యంలో ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రధాన వీధుల్లో హైపోక్లోరైట్ ద్రావణాన్ని పిచికారి చేయించి ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించారు

**సి సి రోడ్లు,డ్రైనేజీ రోడ్ల నిర్మాణం నీటి నిల్వ లేకుండా.....**

వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు మలేరియా డెంగీ లాంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా లోతట్టు ప్రాంతాల ప్లాట్లను గుర్తించి వాటికి మరువ తొలించారు,అంతేకాకుండా ఎఫ్ ఎఫ్ సి,ఎస్ ఎఫ్ సి నిధుల నుండి బురదమయంగా ఉన్న రోడ్లను గుర్తించి సుమారు 17చోట్ల సిసి రోడ్లు వేయించారు, నీటి ఏద్దడి రాకుండా బోర్లు ఎప్పటికప్పుడు రిపేర్ చేయించారు,తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పండుగ అయిన బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు,

**ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు**

అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సి సి కెమెరా ల ద్వారా నిరంతరం నిఘా పెంచారు,డేటా నిరంతరం టెరా బైట్స్ డిస్క్ ల్లో భద్రపరుస్తూ గ్రామభ్యుదయంలో పాలు పంచుకున్నారు, డ్వాక్రా మహిళలకు , కుట్లు అల్లికలు నేర్చుకోవటంలో శిక్షణ ఇప్పించారు, ప్రజల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకొంటూ మెడికల్ క్యాంపులు నిర్వహించి వేల రూపాయల మందులు ఉచితముగా పంపిణీ చేయించారు, అంగన్వాడీ సెంటర్లో చిన్న పిల్లలకు అక్షరాబ్యాసం తొ పాటు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయించారు,మహిళా దినోత్సవం లాంటి కార్యక్రమాలు నిర్వహించి మహిళా సాధికారతను పెంచారు,గ్రామంలో జరిగిన,జరుగుతున్న అభివృద్ధికి ప్రజల సహకారం మరువలేనిదని అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయడం ఆనందముగా ఉందన్నారు, ఈ అభివృద్ధిలో పెద్దలు పైడిపల్లి కిషోర్ కుమార్, చావా లక్ష్మణ్ రావు, యంగల అమరయ్య,తోటపల్లి దావీదు,బందెల ముత్తయ్య, మోహనరావు, సాల్మన్ పలువురు మాజీ ప్రతినిధులు సహకరించారన్నారు ,నాతో కలిసి పని చేసిన పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశాలు, ఐకేపీ, ఎ ఎన్ ఏం లు, వి ఆర్ ఏ లు,సెక్రటరీ లక్ష్మి,ఉప సర్పంచ్ చావా హరిత, ఎంపీటీసీ మార్థమ్మ,వార్డు సభ్యులు, ఇటికాల వెంకటనర్సమ్మ,బాజనేని కృష్ణ కుమారి,ధర్నాసి అంజి, బలుగురి రతమ్మ, యంగల వెంకటేశ్వర్లు, తోటపల్లి నాగరత్నం, చావా రామకృష్ణ, కుడుపుగంటి పురుషోత్తం, కొ ఆప్షన్ సభ్యులు తోటపల్లి సాల్మన్, చావా ఉత్తరయ్య, కె పద్మ మాజీ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యాశాఖ కమిటీలు సహకారం మరువలేనిదని ఆమె అన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల కృషి అమోఘం

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 01:** ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువ లేనిదని రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. మాజీ సిఎం కేసీఆర్ నాయక త్వంలో గ్రామాల్లో అనేక పథకాలు అమలు పరిచి దేశంలో ఏ రాష్ట్రానికి రానన్ని అవార్డులు తెలంగాణ కు రావడం గత ప్రభుత్వ పనితీరుకు, సర్పంచులు చేసిన కృషి అని ఆయన అన్నారు. గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రకృతి వనాలు, వైకుంతధామాలు, డంపింగ్ యార్డులో నర్సరీలు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. నిస్వార్థంతో సేవలందించిన ప్రజాప్రతినిధులుగా సర్పంచులు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకి మంత్రిగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం, అనేక అవార్డులు నా శాఖకు దేశ స్థాయిలో రావడం నాకూ చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

# సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ను నియంత్రించాలి..

- మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి..





**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 01:** సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించాలని మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి అన్నారు. గురువారం మున్సిపల్ అధికారులు తొర్రూర్ పరిధిలోని పలు షాపులపై రైడింగ్ నిర్వహించి ప్లాస్టిక్ ను జప్తు చేసి జరిమానాలు విధించామన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భావితరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గించాలని ప్లాస్టిక్ వ్యర్థాలతో పరిసరాలు గాలి నీరు కలుషితమవుతాయని వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని విధిగా తగ్గించాలని అన్నారు. గురువారం సిబ్బందిచే కమర్షియల్ కాంప్లెక్స్ ఎల్ వై ఆర్ రోడ్ లోని పలు షాపులపై రైడింగ్ నిర్వహించి 10 కేజీల ప్లాస్టిక్కు జప్తు చేసి 1000 రూపాయలు జరిమానా విధించామన్నారు. మెయిన్ రోడ్డు పైన ఇష్టాను రీతిగా చెత్త వేస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానికి 500 రూపాయలు జరిమానా విధించామన్నారు. ప్రాపర్టీ టాక్స్ ట్రేడ్ లైసెన్స్ ను ఆన్లైన్ ద్వారా చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలరని అన్నారు. ఎవరైతే ప్రాపర్టీ టాక్స్ ట్రేడ్ లైసెన్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తారో వారిపై మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు తడి పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ బండికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు. వార్డ్ ఆఫీసర్స్ పట్టాభి. రాంబాయి. బెత్తం వెంకన్న. కిరణ్. ప్రభాకర్. సుధాకర్. రాము. నవీన్. లావణ్య. ఉపేంద్ర. రేణుక. బిల్ కలెక్టర్లు. వెంకట్రాం నరసయ్య. శంకరు. వెంకన్న. ప్రశాంత్ యాకయ్య పాల్గొన్నారు.